క్లుప్తంగా

బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలి



నర్వ: ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు గుడిసె వెంకటయ్య అన్నారు. ఆదివారం స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో రెండోరోజూ రిలేదీక్షలకు ఆయన మద్దతునిచ్చి దీక్షలో కూర్చున్నారు. బీజేపీ పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టే వరకు దీక్షలను కొనసాగిస్తారన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు



నారాయణపేట రూరల్: బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం ప్రధాని మోదీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వివిధ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. దేశ ప్రజలసంక్షేమం కోసం అహర్నిషలు కృషిచేస్తున్న మోదీ ఆయురారోగ్యాలతో జీవించాలని బీజేపీ నాయకులు కోరారు. అదేవిధంగా మండలంలోని సింగారం, బైరంకొండ, కోటకొండ, జలాల్‌పూర్ తదితర గ్రామాల్లో కేక్ కట్ చేశారు. రతంగపాండురెడ్డి, శ్రీనివాసులు, సత్యాయాదవ్, నర్సింహులు, రఘురామయ్యగౌడ్, నందునామాజీ, లక్ష్మి, రఘువీర్, సత్యరఘుపాల్‌రెడ్డి, నాగిరెడ్డి, బాల్‌రెడ్డి, జయతీర్థ, సుదర్శన్, చంద్రకాంత్ పాల్గొన్నారు.

ఊట్కూరు: మండలంలో బీజేపీ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామాలలోని ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. కన్వీనర్ విజయన్‌గౌడ్, శ్రీనివాస్, నాయకులు బాల్‌నర్సయ్య, అనిల్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, విజయన్‌కుమార్ పాల్గొన్నారు.

నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాటం

నారాయణపేట: నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా దోపిడికీ గురైన ప్రజలు భూమి కోసం, భుక్తి కోసం సాయుధ పోరాటం చేసింది కమ్యూనిస్టులేనని సీపీఎం రాష్ట్ర నాయకురాలు అరుణజ్యోతి అన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక అంబేడ్కర్‌భవన్‌లో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యులు గోపాల్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు.. వెట్టి చాకిరి విముక్తికోసం సామాన్యులు సైతం పోరాడారన్నారు.సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామరెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంజిలయ్యగౌడ్, బాల్‌రామ్, జోషి, కాశప్ప, దస్తప్ప, శివకుమార్, హన్మంతు, ప్రకాశ్, శంకర్ పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల కరపత్రాలు విడుదల

నారాయణపేట: జిల్లా కేంద్రంలోని శ్రీసంత్ మఠంలో ఆదివారం శక్తిపీఠం శ్రీ మహాగణపతి బ్రహ్మోత్సవాల కరపత్రాలను స్వామి శాంతనంద్ పురోహిత్ విడుదల చేశారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ.. ప్రతిరోజూ సాయంత్రం 6.30 గంటల నుంచి 8.30 గంటలవరకు జ్ఞాన యజ్ఞంలో భాగంగా ప్రముఖ పండితులు, ప్రవచనకర్తలచే ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమాలు నిర్వహించబడుతాయన్నారు. అనంతరం భక్తలకు అన్నప్రసాద వితరణ ఉంటుందన్నారు.

గణపయ్య పండుగకు ముస్తాబు

- జోరుగా విగ్రహాల కొనుగోళ్లు
- మండపాల ఏర్పాటులో నిర్వాహకులు

నారాయణపేట రూరల్: వినాయక చవితి ఉత్సవాలకు ఊరువాడా ముస్తాబయ్యాయి. ఆలయాలు, వివిధ యువజన సంఘాలు ఏర్పాటుచేసిన మండపాలతోపాటు పలువురు ఇళ్లలోనూ గణనాథుడు కొలువుదీరనున్నాడు. ఉత్సవాలకు నిర్వాహకులు అన్నిఏర్పాట్లు పూర్తిచేశారు. గత నాలుగు రోజులుగా వివిధ విగ్రహ దుకాణాలు భక్తుల కోలాహలంతో కిక్కిరిసి పోయాయి. వివిధ రకాలైన మూర్తులు అందుబాటులో ఉండటంతో వారి అభిరుచికి నచ్చినట్లు కొనుగోలు చేస్తున్నారు. సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేవిధంగా రూపొందించిన కళాకృతులు ఎంతో ఆకట్టుకుంటున్నాయి. జిల్లా కేంద్రంతో పాటు హైదరాబాద్, పుణే నగరాల నుంచి విగ్రహాలను కొనుగోలు చేస్తున్నారు. గతంతో పోలిస్తే ధరలు సైతం 20శాతం మేర పెరిగినట్లు కొనుగోలుదారులు చెబుతున్నారు. దీనికితోడు కుమ్మరివాడలో ప్రత్యేకంగా మట్టి వినాయకుల తయారి కేంద్రం ఏర్పాటు చేయగా అక్కడ సైతం వంద విగ్రహాల వరకు వివిధ ఆకృతుల్లో ఆర్డర్లు ఇచ్చి మరి తీసుకున్నారు. చాలా చోట్ల విగ్రహాలను పల్లెలకు ఆటోలు, ఇతర వాహనాల్లో భక్తి శ్రద్ధలతో తరలించారు. పూజకు వినియోగించే సామగ్రి కొనుగోలు దుకాణాలు సైతం భక్తులతో రద్దీగా కనిపించింది.



నారాయణపేటలో కొనుగోలు దారులతో కిటకిటలాడుతున్న దుకాణం

మట్టి వినాయకుడి ప్రతిమల పంపిణీ

నారాయణపేట: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పర్యావరణాన్ని పరిరక్షించడం కోసం చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది మాదిరిగా మున్సిపల్ పార్కు వద్ద మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌కు బదులుగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలని కోరుతూ 111 మట్టి వినాయకులను భక్తులకు అందజేశారు. చేయూత ఫౌండేషన్ తరపున మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి మట్టి వినాయకుడిని అందుకున్నారు. చేయూత ఫౌండేషన్ అధ్యక్షుడు సురాపురం లక్ష్మికాంత్, కార్యదర్శి కృష్ణ సంపంగి, ఉపాధ్యక్షుడు మల్లేశ్, లిఖిరఘుబాబు, రవి సులేగం, పాలాది రాంనరేష్, వెంకటేష్, నవీన్ పాల్గొన్నారు.

మక్తల్: వినాయక చవితి సందర్భంగా ఆదివారం వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించడానికి భారీగా ఆదివారం మక్తల్‌నుంచి వివిధ గ్రామాలకు విగ్రహాలను వాహనాలపై తరలిస్తున్నారు. విగ్రహాల వద్ద పోలీసులు దగ్గర ఉండి జాగ్రత్తలు తీసుకుంటున్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో మండపాలను వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, యువకులు విద్యుత్ అలంకరణ చేస్తున్నారు.



ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డికి మట్టి వినాయకుడి ప్రతిమను అందజేస్తున్న నిర్వాహకులు



మండపాలను సిద్ధం చేస్తున్న నిర్వాహకులు



మక్తల్‌లో విగ్రహాలను వాహనాలపై ఎక్కిస్తున్న నిర్వాహకులు

వైభవంగా విశ్వకర్మ జయంతి



మక్తల్‌లో.. స్వామివారిని పల్లకీలో ఊరేగిస్తున్న భక్తులు

మాగనూర్: మండల కేంద్రంలో భగవాన్ శ్రీ విశ్వకర్మ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం విశ్వబ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక కాళికదేవి ఆలయం నుంచి ఊరేగింపుగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు చేరుకుని అక్కడ సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు..దేవతల గురువైన భగవాన్ విరాట్ విశ్వకర్మ సైన్స్ కూడా కనిపెట్టలేని ఎన్నో గొప్ప నిర్మాణాలను చేశారని తెలిపారు. విశ్వకర్మ చేతివృత్తులకు ఆద్యుడని, సైన్స్ ఎంతగా అభివృద్ధి చెందినప్పటికీ విశ్వకర్మ బీజమే దినదిన అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎల్లారెడ్డి, మోనేష్, కాశప్ప, కృష్ణయ్య, విజయ్, ఈశ్వర్‌యాదవ్, రాఘువేంద్ర, దేవేంద్రప్ప, బ్రహ్మనందం పాల్గొన్నారు.

మక్తల్: పట్టణంలో విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక నల్లజానమ్మ ఆలయం నుంచి మోనేశ్వరస్వామి ఆలయం వరకు స్వామివారి పల్లకిసేవను భజనలతో ఊరేగింపుగా నిర్వహించారు. భక్తులు ఆలయం వద్ద హోమం నిర్వహించి స్వామివారికి ప్రత్యేక పూజచేసి మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయంలో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ప్రత్యేక పూజలుచేసి మొక్కలు తీర్చుకున్నారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొండయ్య, నాగప్ప, కర్నిస్వామి, విశ్వకర్మ సంఘం మండల అధ్యక్షుడు మాజీ బ్రహ్మయ్య, సత్యనారాయణ, విశ్వనాథ్, మిసన్‌రాజు, వెంకటయ్య, మనోహర్, శ్రీనివాసులు, వెంకటేష్, కుర్మయ్య, విష్ణుమూర్తి, వెంకటయ్య, కాంత్‌కుమార్, రాఘవేంద్రచారి పాల్గొన్నారు.

మరికల్: మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మండలంలోని కాళికదేవి ఆవరణలో ఆదివారం విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆయన చిత్రపటానికి పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులకు తీర్థప్రసాదలను అందజేశారు. కార్యక్రమంలో హరీష్, లక్ష్మినారాయణ, సూర్యప్రకాష్, కృష్ణచారి, రఘు, శ్రీనివాస్, రాంచంద్రచారి పాల్గొన్నారు.

మద్దూరు: మండల కేంద్రంలోని పాతబస్టాండ్ చౌరస్తాలో ఆదివారం విశ్వకర్మ జయంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మోనేష్‌చారీ, శ్రీనివాసాచారీ, శంకర్, బాలుచారి, బాలకృష్ణ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై విమర్శలు తగవు

నర్వ: మండలంలోని కల్వాల్, ఉందేకోడ్ ఎంపీటీసీలు తమస్థాయిని మర్చి ఎమ్మెల్యేపై విమర్శలు చేయడం తగదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎంపీటీసీలు తమ గ్రామాల్లో ఎంపీటీసీల నిధులు రూ. 5లక్షలను ఖర్చుచేయకుండా ఎలాంటి అభివృద్ధి చేయకపోగా పైకి విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. తమ గ్రామాల సమస్యలను మండల సభలో లేవనెత్తకుండా నియోజకవర్గ సమస్యలను సభలో చర్చించడం ఎంత వరకు సమంజసమని ఎంపీపీ జయరాములుశెట్టి అన్నారు. అభివృద్ధిని చూడలేని కల్లులేని కబోది ప్రతిపక్ష పార్టీలకు బుద్ది చెప్పడం ఖాయమన్నారు. ఎంపీపీ జయరాములు శెట్టి, విండో చైర్మన్, వైస్ చైర్మన్‌లు శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మన్న, కిరణ్‌ప్రకాష్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, దండు అయ్యప్ప, డా.శంకర్, హన్మంతురెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా ఆంజనేయస్వామి రథోత్సవం



మరికల్: మండల కేంద్రంలో ఆంజనేయస్వామి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం తెల్లవారు జామున నిర్వహించిన రథోత్సవం వైభవంగా కొనసాగాయి. ఆంజనేయస్వామి ఆలయం నుంచి ప్రధాన వీధుల గుండా సాగిన రథోత్సవంలో గ్రామస్తులు దారిపొడవున దర్శించుకున్నారు.

ముగిసిన ఆరాధనోత్సవాలు

నారాయణపేట రూరల్ : మండలంలోని కోటకొండలో నిర్వహించిన రఘుప్రేముల తీర్థుల ఉత్తరాధన ఉత్సవాలు ఆదివారం ఘనంగాముగిశాయి. స్వామివారికి పంచామృతాభిషేకం, పుష్పార్చన, అలంకరణ, తదితర పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విద్వాన్ అనిల్‌దేశాయి, ప్రశాంత్ ఆచార్యులు అధ్యాత్మిక ప్రవచనం చేశారు. కార్యక్రమంలో సీతారామారావు, జనార్ధన్‌రావు, బీంసేన్‌రావు, ప్రభంజన్‌రావు, భరత్‌కుమార్, మధు, గోపాలనారాయణ పాల్గొన్నారు.

ఘనంగా మద్దిలేశ్వరి మాత ఉత్సవాలు

నారాయణపేట రూరల్: మద్దిలేశ్వరీమాత ఉత్సవాలు ఆదివారం మండలంలోని కొల్లంపల్లిలో ఘనంగా కొనసాగాయి. గ్రామశివారు నుంచి జల్దిబిందె భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహాలతో పల్లకీసేవా కనుల పండువగా చేపట్టారు. ఈ మేరకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం తీర్థ, ప్రసాద వితరణ చేపట్టారు.

లబ్ధిదారులకు గొర్రెల పంపిణీ

కోస్గి: గొల్ల, కుర్వ యాదవుల ఆర్థికాభివృద్ధియే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ మధుకర్‌రావు అన్నారు. ఈ మేరకు ఆదివారం గుండుమాల్ మండల పరిధిలోని హన్మాన్‌పల్లిలో రెండో విడతలో మంజూరైన గొర్రెల యూనిట్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడలేని విధంగా రాయితీపై గొర్రెలను అందించి గొల్ల, కురుమలకు ఆర్థిక చేయూతనిస్తున్నది కేసీఆర్ ప్రభుత్వమేనన్నారు. అర్హులకు గొర్రెలు దశల వారీగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రెండోవిడతలో గ్రామంలోని 12మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికీ 21గొర్రెలను పంపిణీ చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు హన్మంత్‌రెడ్డి, పశువైద్యాధికారి విజయలక్ష్మీ, నాయకులు అల్లాపురం నర్సింహులు, హన్మంతు, శ్రీనివాస్, శేఖర్ పాల్గొన్నారు.



లబ్ధిదారులకు గొర్రెలు పంపిణీచేస్తున్న ఎంపీపీ

విజయవంతమైన రక్తదాన శిబిరం

మరికల్: భారత ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన సందర్భంగా మండల బీజేవైఎం, బీజేపీ ఆధ్వర్యంలో మండలంలోని ఆదివారం చేపట్టిన రక్తదానం శిబిరం విజయవంతమైంది. శిబిరానికి రాష్ట్రబీజేపీ నాయకులు రతంగపాండురెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు ప్రారంభించారు. ప్రధాని పుట్టిన రోజున యువత స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేయడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బీజేవైఎం మీడియా ఇన్‌చార్జి విజయ్‌కుమార్‌రెడ్డి, నరేష్‌గౌడ్, శ్రీరామ్, తిరుపతి రెడ్డి, నర్సన్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి, రఘువీర్, కొండయ్య, వేణు, సత్యయాదవ్, గోవర్ధన్, రాంచంద్రయ్య, దేవేందర్‌గౌడ్, రాములు పాల్గొన్నారు.



మరికల్‌లో రక్తదానం శిబిరం ప్రారంభిస్తున్న నాయకులు

అంబేడ్కర్ విగ్రహానికి వినతి



అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు



మద్దూరులో అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు

కోస్గి: అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరవధిక సమ్మెలోభాగంగా సీఐటీయూ ఆధ్వర్యంలో ఆదివారం అంబేద్కర్‌విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రాం మాట్లాడుతూ.. అంగన్‌వాడీలకు ఉద్యోగభద్రత కల్పించి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలన్నారు. పదవీవిరమణ చేసిన అంగన్‌వాడీలకు రూ.10లక్షలు, హెల్పర్లకు రూ.5లక్షలు చెల్లించాలన్నారు. చంద్రకళ, ఉమామహేశ్వరి, భారతీ, రమాదేవి, పుష్పలత, ప్రమీల, ప్రసన్న పాల్గొన్నారు.

మద్దూరు: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలంటూ స్థానిక అంబేడ్కర్ విగ్రహానికి ఆదివారం ఆయా మండలాల అంగన్‌వాడీలు, ఆయాలు వినతిపత్రం అందజేశారు. అంతకుముందు స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుంచి ర్యాలీ పాతబస్టాండ్ చౌరస్తా వరకు వచ్చి మానవహారం నిర్వహించారు. ఏడు రోజులుగా వివిధ రూపాల్లో సమ్మెచేస్తున్న ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పష్టమైన హామీ రాకపోవడంతో అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసినట్లు జిల్లా అధ్యక్షురాలు శశికళ తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు పుష్ప, కళావతి, ఉమాదేవి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మక్తల్: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలంటూ పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి ఆదివారం అంగన్‌వాడీలు, ఆయాలు వినతిపత్రం అందజేశారు. అంతకుముందు స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం నుంచి ర్యాలీగా అంబేడ్కర్ చౌరస్తావరకు వచ్చి అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ ఆంజనేయులు మాట్లాడుతూ .. అంగన్‌వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహ, మండల కన్వీనర్ గోవింద్‌రాజు, శ్రీహరి, ఏఐటీయూసీ నర్సింహ, విజయలక్ష్మి, జమున, రాధిక, శ్రీలత, అంబిక, జయమ్మ, సుకన్య, సునీత, సురేఖ, మల్లమ్మ, లింగమ్మ, వెంకటమ్మ, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

నారాయణపేట: ఏడురోజుల పాటు అంగన్‌వాడీలు తమ సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడాన్ని నిరసిస్తూ ఆదివారం జిల్లా కేంద్రంలోని బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంకట్రామరెడ్డి, సీఐటీయూ జిల్లా నాయకులు జోషి మాట్లాడారు. అంగన్‌వాడీలను పర్మినెంట్ చేయాలని, కనీస వేతన రూ.26 వేలు ఇవ్వాలవ్వాలన్నారు. అంతకుముందు మున్సిపల్ పార్కు నుంచి ర్యాలీ వచ్చి అంబేద్కర్ చౌరస్తాకు చేరుకొని నిరసన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయులు పద్మ, హరిక, జ్యోతి, రమ పాల్గొన్నారు.

విజయభేరి సభకు తరలిన నాయకులు

మక్తల్/నర్వ/మాగనూర్/మరికల్/ఊట్కూరు: హైదరాబాద్‌లోని తుక్కుగూడలో నిర్వహిస్తున్న విజయభేరి సభకు పట్టణం, మండలాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనాల శ్రేణిని జెండా ఊపి మండల అధ్యక్షుడు బీసం చెన్నయ్యసాగర్ ప్రారంభించారు. ఈ మేరకు మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయాన్ని ఎవ్వరు అడ్డుకోలేరన్నారు. ఆయా కార్యక్రామాల్లో మాజీ జెడ్పీటీసీ సభ్యుడు లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ గడ్డంపల్లి హన్మంతు, కాంగ్రెస్ నాయకుడు గోపాల్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ రవికుమార్‌యాదవ్, మాగనూర్ మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, సిదార్థరెడ్డి, గణేష్ కుమార్, విష్ణువర్ధన్‌రెడ్డి, గోవింద్, రవికుమార్, కట్ట వెంకటేష్, నాయకులు కృష్ణారెడ్డి, ఎంపీటీసీ సుధాకర్‌రెడ్డి, సీరజ్, శరణప్ప, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, అయ్యప్పరెడ్డి, వివేకవర్ధన్‌రెడ్డి, సంజీవరెడ్డి, బీసం రవికుమార్, వీరన్న, కృష్ణయ్య, అంజిరెడ్డి, రఘు, గోవర్ధన్, చెన్నయ్య, రామకృష్ణ, అబ్దుల్‌ఖాదర్, బషీర్‌సాప్, యజ్ఞేశ్వర్‌రెడ్డి, వెంకటేష్‌గౌడ్, ఉప్పుశంకర్, నరేష్ పాల్గొన్నారు.



మక్తల్ నుంచి సభకు తరలుతున్న కాంగ్రెస్ శ్రేణులు

ఘనంగా విమోచన దినోత్సవం

మాగనూర్: తెలంగాణ అమరుల ఆశయ సాధనలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని ఎంపీపీ శ్యామలమ్మ అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో జాతీయ జెండా ఎగురవేశారు. ఆమె మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక రాజకీయ లాభలకోసం మాట మార్చి విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించకపోవడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు జయనంద్‌రెడ్డి, అశోక్‌గౌడ్, ఒబ్లాపూర్ సర్పంచ్ నారయణ, కొత్తపల్లి సర్పంచ్ తిమ్మప్ప, కనకరాజ్, విద్యాసాగర్, ఉమేష్, రవి, ఆనంద్‌గౌడ్ పాల్గొన్నారు.

మరికల్: మండల కేంద్రంలోని యువక మండలి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ గోవర్ధన్, రవికిరణ్, రాజు, శివప్రసాద్, రవి, సూర్యప్రకాష్, వెంకటేశ్వర్లశర్మ, చెన్నయ్య తధితరులు పాల్గొన్నారు.

కోస్గి: తెలంగాణ విమోచన దినాన్ని పురస్కరించుకొని ఆదివారం మండలంలోని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు నిజాం విముక్తా అమృతోత్సవ సమితి జిల్లా సంయోజక్ వసంతం వెంకటేశం ముఖ్యవక్తగా హాజరయ్యారు. స్థానిక శివాజీ చౌరస్తాలో జాతీయపతాకాన్ని ఎగురవేశారు. ఈ మేరకు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనను, అరాచాకాలను సమగ్రంగా వివరిస్తూ నేటితరం యువత నిజాంపాలన గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో రఘునాథ్ రెడ్డి, కృష్ణగౌడ్, మల్లికార్జున్, అంజిలయ్య, ప్రకాష్, నాగరాజ్, నర్సింహులు, ప్రశాంత్, భరత్‌గౌడ్, బద్రీనాథ్, సూర్యకిరణ్ పాల్గొన్నారు.



మరికల్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

ధన్వాడ: తెలంగాణ విమోచన దినాన్ని పురస్కరించుకొని ఆదివారం మండలంలోని బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్‌స్టాండ్ వద్ద జాతీయ జాతీయ పతకాన్ని ఎగురవేశారు. అలాగే సంతబాజర్‌లో గ్రామస్తులు విమోచన దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఉదయభాను, రాంచంద్రయ్య, సురేందర్, మల్లయ్య, గోవర్ధన్‌గౌడ్, శ్రీను, రంగయ్య, నాగారాజు, శంకర్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట రూరల్ : తెలంగాణ విమోచన దినోవ్సత వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలో ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో చౌక్‌బజార్, మహంకాళివీధి, సత్యనారాయణచౌరస్తా తదితర ప్రాంతాల్లో జాతీయజెండాను ఎగురవేశారు.

దామరగిద్ద: మండలంలోని ఆయా గ్రామాల్లో విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో తెలంగాణ విముక్తి సమితి ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఎగురవేశారు. రాఘవేందర్‌గౌడ్, సత్యనారాయణ, రవీందర్, మైపాల్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, మాణిక్, చందుజమాన్, వెంకట్రాములు, మోహన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, కృష్ణరెడ్డి, భీమేష్, గోపాల్, కృష్ణ, అశోక్, సుభాష్ పాల్గొన్నారు.

మక్తల్: విమోచన దినోవ్సత వేడుకలు ఆదివారం పట్టణంలోని బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు కొండయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. రాజశేఖర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి నాగప్ప, కర్నిస్వామి, ఎంపీటీసీ బాల్‌రాంరెడ్డి, చిట్యాల లక్ష్మన్, నర్సింహారెడ్డి, మల్లికార్జున్, నర్సింహ, శ్రీకాంత్, చంద్రశేఖర్, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఊట్కూరు: మండలంలో ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల్లో విమోచన దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మిఠాయిలు పంపిణీ చేశారు. భాస్కర్, వెంకటయ్య, విజయన్‌గౌడ్, మహేష్‌గౌడ్, పాల్గొన్నారు.



ధన్వాడలో జాతీయపతాకాన్ని ఆవిష్కరిస్తున్న బీజేపీ కార్యకర్తలు



కోస్గిలో..



మాగనూర్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు



నారాయణపేటలో జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

అండగా ఉంటాం..

కృష్ణా: గౌడ కులస్తులు తమతమ పిల్లలను ఉన్నత విద్యను అభ్యసించేందుకు ప్రోత్సహించండి, మీకు అన్నిరకాలుగా అండగా ఉంటామని గౌడసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే రాజశేఖర్‌గౌడ్ సూచించారు. ఆదివారం మండలంలోని టైరోడ్డులో మండల సమావేశాన్ని నిర్వహించారు. ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మన కులస్తులను అన్నిరకాలుగా ఆదుకునేందుకు ముందు ఉంటామన్నారు. అదేవిధంగా వచ్చేనెలల మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో గౌడకులస్తుల సర్దార్ పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు తీర్మానించినట్లు తెలిపారు. పారీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సహరించాలని కోరారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా హుసెనప్ప హిందుపూర్, ఉపాధ్యక్షుడిగా సాబ్‌గౌడ్ కున్సి, ప్రధాన కార్యదర్శి రాఘవేందర్‌గౌడ్ ముడుమాల్, కోశాధికారి సుదర్శన్‌గౌడ్ ముడుమాల్, సహాయ కారదర్శి మధుసూదన్‌గౌడ్‌లను ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు మనోహర్‌ప్రసాద్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి భరత్‌గాగడ్, చంద్రకాంత్‌గౌడ్, సోమశేఖర్‌గౌడ్, లక్ష్మీనారాయణగౌడ్, అశోక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.